# మిడ్‌నైట్ ఛానెల్

"**చా**లా రోజుల తర్వాత తమ దర్శన భాగ్యం కలిగించారు ప్రభూ! ఈ దీనురాలిపై ఇన్నాళ్లకు దయ కలిగిందా?'' మహారాజు కెదురేగి ఆయన చేతులు పట్టుకుని కళ్లలోకి మురిపెంగా చూసింది చిన్నరాణి వైజయంతి.

**చం**ద్రవర్మ మహారాజు ఆమెని పొదివి పట్టుకుని మెల్లగా హంస తూలికా తల్పం వద్దకు నడిపించుకుని వెళ్లాడు.

''మాకు రావాలనే వుంటుంది దేవీ! కాని, ఎన్నో రాచకార్యాల్లో తలమునకలై వుంటాం. మీరంటే మాకు అలసత్వమేమీ లేదు.'' ఆమె బుగ్గలు పుణికి పెదాల మీద మృదువుగా ముద్దుపెట్టుకున్నాడు చంద్రవర్మ.

అణచిపెట్టిన కోరికలు ఉప్పెనలా ఎగదన్నుతుంటే చంద్రవర్మ చేష్టలకు తనని తానదుపు చేసుకోలేకపోతోంది వైజయంతి.

చంద్రవర్మ ఆమె శరీరం నిండా ముద్దులతో ముద్రలు వేస్తున్నాడు. వైజయంతికి తరువాతి పరిణామం తెలుసు. అందుకే ఉద్రేకానికి లోనుకాకుండా, శాయశక్తులా జాగ్రత్త పడటానికి ప్రయత్నిస్తోంది. కాని చంద్రవర్మ చేష్టలు ఆమెని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఆమె శరీరంలోని ప్రతి అణువును, ఆబగా ఆర్తిగా స్పృశిస్తున్నాడు.

ఆమె శరీరంలోని ఒంపుసొంపులు నిష్ణాతుడైన శిల్పి రేయింబవళ్లు ఏకాగ్రతతో చెక్కిన, అపురూప సౌందర్యంతో అసమాన లావణ్యంతో అందానికి భాష్యం చెపుతున్న పాలరాతి శిల్పంలోని సన్నని రేఖల్ని గుర్తుకు తెస్తున్నాయి.

వెన్నెల, పుప్పొడి, చంద్రకాంత పుష్పాలు, బంగారం, మధురసం అన్నీ కలిపి ముద్దచేసి, ఆ ముద్దతో విధాత ఆమెను సృజించాడా అన్నట్టుంది ఆమె అంగ సౌష్టవం!

ఆమె అవయవాలపై అతని చేతులు మృదంగ లాస్యం చేస్తున్నాయి. ఆమె శ్రుతి చేసిన వీణలా, రగులుతున్న కొలిమిలా, లావా విరజిమ్మటానికి సిద్ధంగా వున్న అగ్ని పర్వతంలా మారేటప్పటికి అతను పక్కమీద వెల్లకిలా పడుకుని హాయిగా నిద్రపోతున్నాడు. నిద్రిస్తున్న అతని చేతులు మాత్రం పాముల్లా ఆమె శరీరాన్ని పెనవేసుకునే ఉన్నాయి, ఆమె శరీరం మీద సర్వహక్కులూ తనకున్నాయని చాటి చెప్పటానికి!

వైజయంతి యధాస్థితికి రాలేకపోతోంది. తనను రెచ్చగొట్టి తన శరీరాన్నంతా స్పృశించి తనను తారస్థాయికి తీసుకువెళ్లి అతను మాత్రం అంతటితో తృప్తిపడి గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. ఆమె కళ్లకు అతను పరమ కిరాతకుడిలా, స్వార్థపరుడిలా, రాక్షసుడిలా కనిపించాడు.

తను వివాహం చేసుకుని ఈ అంతఃపురమనే పంజరంలో బంధించి నాటికి రెండేళ్లు కావస్తున్నా భర్త వల్ల సుఖం ఏమిటో ఎరగదు. అతనికి తను నూట పదహారో భార్య. ఎంతమంది భార్యలుంటే అంత గొప్పగా, అంత మగాడుగా కీర్తింపబడే కాలం అది! కాలానికి తనెలా ఎదురీదగలదు? తక్కిన భార్యలతో కూడా అతనిలాగే ప్రవర్తిస్తాడో ఏమో తెలీదు. రాణులందరికీ వేర్వేరు భవనాలు కట్టి ఇచ్చాడు. ఒక్కోరాణి దగ్గర ఒక్కోరాత్రి గడుపుతాడు.


తన దగ్గర కతనొచ్చి నాలుగునెలలు కావస్తోంది. ఒక్కోరాణిని అతను నాలుగు నెలలకోసారి మాత్రమే కలుసుకోగలుగుతాడు. వివాహమైనాక తన దగ్గరకు ఏ నాలుగైదుసార్లు మాత్రమే వచ్చాడతను. వచ్చిన ప్రతిసారీ ఇదే తంతు. ఇప్పటికీ తను కన్యగానే మిగిలిపోయింది. పెళ్లయిన కన్య!

వైజయంతికి దుఃఖం ఎగదన్నుకొని వస్తోంది. ఇతన్ని పెళ్లి చేసుకుని తనేం సుఖపడింది? తన తల్లిదండ్రులు మహారాజు అల్లుడవుతున్నాడని ఉప్పొంగిపోయారేగాని తనెలా సుఖపడగలదని భావించారో అర్థం కాదు. అష్ట ఐశ్వర్యాలు, చీని చీనాంబరాలు, హంసతూలికా తల్పాలు, పంచ భక్ష్య పరమాన్నాలు, రాణిగా హోదా, రాజసం- ఇవి స్త్రీని సుఖపెట్టగలవా? భర్త ఇచ్చే సుఖాన్ని ప్రాణంలేని ఇవన్నీ ఇవ్వగలవా?

తన ఈడూజోడు కాకున్నా ఫరవాలేదు. కాని తనని సుఖపెట్టలేని మగాడు తనకెందుకు? ఎందుకీ ముసలిరాజు తనలాంటి కన్నెపిల్లల జీవితాలతో ఆటలాడుకుంటాడు? సామంతరాజుల దండనాథుల కుమార్తెలయితే, తనకు అందుబాటులో వుంటారని, తనకు అణగి మణగి వుంటారని చంద్రవర్మకు తెలుసు. అందుకే తన సాటి రాజులతో కాకుండా తన సామంతులతో వియ్యమందుతాడు.

వైజయంతి గుండెలోతుల నుంచి పెద్ద నిశ్వాసం. భర్త వంక చూసింది. హాయిగా నిద్రబోతున్నాడు. అతను రేపిన కోరికల జ్వాలలు శరీరాన్ని దహించేస్తున్నాయి. మగాడి సంపర్కం కోసం అణువణువు ఆశతో, ఆర్తితో, తమకంతో ఆర్ద్రమైపోతుంటే చెలరేగిన కోరికల్ని అదుపులో పెట్టుకోవటానికి విశ్వప్రయత్నం చేస్తూ యధాస్థితికి రావటానికి నరకయాతన పడుతోంది.

ఆమె మనసులో తన చెలికాడు వసంతసేనుడు మెదిలాడు. అతను తను చిన్నతనం నుంచి కలిసి ఒకే గురుకులంలో చదువుకున్నారు. అతను తమ సేనాధి



# ఆడపులి

బొమ్మిడి అచ్చారావు

పతి కొడుకు. ఆ భేదం తమ మధ్య ఎన్నడూ ఎర గరు. ఒకేమాటగా ఒకే బాసటగా పెరిగారు. కలిసి ఆటలాడుకున్నారు. గిల్లి కజ్జాలాడుకున్నారు. ఒక రినొకరు ఓదార్చుకున్నారు. వయసుతోబాటు విక సించే కోరికల్ని పెంచుకున్నారు. ఒకరి భావాలొకరు పంచుకున్నారు. ఒకరినొకరు జీవిత భాగస్వామిగా ఎంచుకున్నారు.

కాని జరిగిందేమిటి? తన తండ్రి చంద్రవర్మకు సామంతుడు. మహారాజు కబురెట్టగానే, కనీసం తన మనసులోని మాటను, మాట మాత్రంగానైనా అడ గకుండా తనను మహారాజుకిచ్చి చెయ్యటానికె లాంటి అభ్యంతరం లేదని మహారాజును తరలి రమ్మని కబురు పెట్టేశాడు- తన తండ్రి.

అంతా జరిగాక తనకు తెలిసింది. తన నెత్తిన పిడుగు పడినట్టనిపించింది. ఓ ముసలి రాజుతో తనకు పెళ్లా? అప్పటికే వంద పెళ్లిళ్లు పూర్తి చేసుకున్న ఆ కామాంధుడికి తానే కావలసి వచ్చిందా? అతనాశపడితే మాత్రం కన్నతండ్రి వాగ్దానం చేసెయ్యటమేనా? ఇదేనా పితృప్రేమ?! ఆ క్షణంలో ఆమెకు జీవితం మీద విరక్తి కలిగింది.

వెంటనే వసంతసేనుడ్ని పిలిపించింది.

అంతా విని, ''రాజుగారు మహారాజును వాగ్దానం చేస్తూ కబురు పంపినాక ఎవరు మాత్రం ఏం చేయగలరు? మహారాజు వారి ఆజ్ఞను ధిక్కరించే ధైర్యం ఎవరికుంటుంది? మనకు రాసిపెట్టలేదు ఏం చేస్తాం?'' అన్నాడు వసంతుడు.

వైజయంతి అతని మీద విరుచుకుపడింది.

''నువ్వు మగాడివేనా? నీలో పౌరుషం అభిమానం చచ్చాయా? నేను మనసిచ్చి తనువుగా అర్పించటానికి సిద్ధమైన ఓ ఆడదానితో ఇంత ఉదాసీనంగా ప్రవర్తించటానికి సిగ్గు వెయ్యటం లేదా? ఇన్నాళ్లు నిన్ను ప్రేమించి నేను చాలా పెద్ద పొరపాటే చేశాననిపిస్తోంది. ఛీ, నువ్వింత పిరికి పందవనుకోలేదు'' అంటూ అతన్ని రెచ్చగొట్టింది.

వసంతసేనుడు అప్పటికీ మాట్లాడలేదు.

చివరగా అన్నాడు, ''నన్ను నువ్వెంత తిట్టినా నాకు కోపం రాదు. నేను మన రాజుగారి భృత్యుడిని. అయన కిష్టం లేని పని నేనెలా చెయ్యగలను? ఆయన మహారాజును అల్లుడిగా పొందగోరుతున్నారు. ఆయన ఆశల్ని నేనెలా వమ్ము చేయగలను? ఆ అధికారం నాకెక్కడిది?

వైజయంతికి మండిపోయింది. ''ఏడ్చినట్టుంది నీ స్వామిభక్తి పరాయణత! నేనుగా నిన్నడగుతున్నాను- నన్ను పెళ్లి చేసుకో! ఇక్కడ కాకుంటే ఎక్కడికైనా సరే నన్ను తీసుకుపో! నీవెంట అడవికి రమ్మన్నా, సముద్రంలో మునగమన్నా కటిక దరిద్రం అనుభవించమన్నా సిద్ధంగా వున్నాను. నన్ను నీ దాన్నిగా చేసుకో. పద, ఎక్కడికైనా పోదాం'' అన్నది స్థిర నిశ్చయంతో.

వసంతసేనుడామె మాటలకు బెదిరిపోయాడు.

''నా రాజుకి నేనంత ద్రోహం చెయ్యలేను. ఆయన కిష్టంలేని పని ఒక్కనాటికీ చెయ్యలేను. నిన్ను లేవదీసుకుపోయి మచ్చలేని మా వంశానికి కళంకం తీసుకురాలేను వైజయంతీ! నన్ను క్షమించు'' అన్నాడు.

''పో పిరికి పందా! నీలాంటి వెన్నెముక లేని



## ప్రేక్షకులను నిరాశ పరచను

**'నే**నెలాంటి పాత్రని పోషించినా చూడటానికి ఆశగా ముందుకు వచ్చే ప్రేక్షకుల్నీ, అభిమానులనీ నేనెప్పుడూ నిరుత్సాహపరచను. కారణం నాకు ఉత్సాహన్ని కలిగించేది వాళ్లే!' అంటున్నాడు గ్లామర్ హీరో వెంకటేష్. 'గణేష్, సుందరకాండ' – ఇవి ఒక ఎత్తు అయితే 'శీను' మరో ఎత్తు. 'శీను' పాత్రలో ప్రేయసి ముందు తన నిజాయితీని నిరూపించుకోవాలనే తపన ఉంది. యువతరానికి ఓ చక్కని సందేశం ఉంది – అంటున్న వెంకీకి 'శీను' మంచి పేరే తెచ్చిందని విశ్లేషకుల వ్యాఖ్య.

వాడ్ని పెళ్లి చేసుకునే కన్న ఆ ముసలాడ్ని పెళ్లాడి రాణి హోదాలో అష్ట ఐశ్వర్యాలతో ఘనంగా బతకటమే మేలు! పో, నా కళ్ల ముందునుంచి వెంటనే వెళ్లిపో!'' అంటూ హుంకరించింది వైజయంతి.

తల వంచుకుని వెళ్లిపోయాడు వసంతసేనుడు.

అదంతా ఇప్పుడు గుర్తొచ్చి మనసంతా భారమైపోయింది వైజయంతికి.

ఇలా ఎన్నాళ్లు? బతికినన్నాళ్లు తానీ నరకం అనుభవించక తప్పదా? ఆ ముసలాడు తన సుఖం కోసం తనని ఒళ్లంతా తడిమి తృప్తి పడుతూ తన సుఖం మాత్రం చూసుకుంటున్నాడు. అతను తన సుఖం చూసుకున్నట్టే, తనూ తన సుఖమెందుకు చూసుకోకూడదు!?...

ఈ ఆలోచన రాగానే త్రుళ్లిపడింది వైజయంతి. అంతలోనే తన మనసును సమాధానపరచుకుంది. ఈ ముసలాడు తన భవనానికి మళ్లీ నాలుగు నెలల వరకు రాడు. ఈ నాలుగు నెలలు తను యధేచ్ఛగా సుఖాలననుభవించాలి. ఆ నిర్ణయం బలంగా వేళ్లూనుకుని ఆమె మనసులో మహావృక్షంగా పెరిగిపోయింది.

ఆ మరునాడు రాత్రి అందరు నిద్రించాక అంతఃపుర ద్వారం దాటి రెండో ద్వారం దగ్గర కాపలావున్న ద్వారపాలకుల వద్దకు వెళ్లింది వైజయంతి. ఇద్దరు ద్వారపాలకులు పోతపోసిన కంచు విగ్రహాల్లా వున్నారు. మదపుటేనుగుల్ని తలపిస్తున్నారు.

ఆ ఇద్దరూ మహారాణిని చూడగానే తలలు వంచి వినయంగా ''ఆజ్ఞ మహారాణీ!'' అన్నారు.

వైజయంతి వారిద్దరిలో ఒకడ్ని పిలిచి, ''నాతోరా!'' అన్నది. వాడు ఆమె వెంట బయలుదేరాడు.

వైజయంతి వాడ్ని తన శయనాగారంలోకి తీసుకు వెళ్లింది. ద్వారం తలుపులు బంధించింది.

''ఇదేమిటి మహారాణీ, నేనేం అపరాధం చేశాను?'' అన్నాడు వాడు వణకిపోతూ.

వైజయంతి పగలబడి నవ్వి, ''కంగారుపడకు. ఇప్పటిదాకా నువ్వేం తప్పు చేయలేదు. చెయ్యమని చెప్పటానికే పిలిచాను.'' అంటూ వలువలు ఒకటొకటే తీసి పక్కన పడేస్తూ, తల్పం మీద అలవోకగా పడుకుని ''రా! నా యవ్వనం సార్థకం చెయ్యి '' అన్నది, కోరికతో కన్నులు అరమోడ్పులు కాగా.

''మహారాణీ, ఎంతమాట సెలవిచ్చారు? మీ ఉప్పు తినే భృత్యుడ్ని, అతి హీనుడ్ని. నన్ను పరీక్షిస్తున్నారా?'' అన్నాడు వాడు నిలువెల్లా ఒణికిపోతూ.

''పరీక్షా కాదు, మరేమీ కాదు, నేనుగా రమ్మంటుంటే ఎందుకంత భయం? మగాడివి కాదా?'' రెచ్చగొట్టే మాటలన్నది.

''అమ్మా, క్షమించండి. ఇంతకన్న నా ప్రాణం ఇమ్మన్నా ఆనందంగా సమర్పించుకుంటాను'' అన్నాడు వాడు.

వైజయంతి వదనంలో క్రోధావేశాలు ముప్పిరిగొన్నాయి. ''అయితే సమర్పించుకో!'' అన్నది చిరాకుగా, కఠినంగా.

అంతే! ఆ స్వామిభక్తి పరాయణుడు కత్తితో పొట్టలో పొడుచుకుని నిలువునా కూలిపోయాడు. మరుక్షణం అతని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

నిశ్చేష్టురాలైపోయింది వైజయంతి. నిజంగా వాడు అన్నంత పని చేస్తాడని ఆమె ఊహించలేదు. కొద్ది క్షణాల వరకు దిగ్భ్రాంతి నుంచి తేరుకోలేకపోయింది.

ఆ తర్వాత గుండె దిటవు చేసుకుని రెండో ద్వారపాలకుడ్ని పిలిచింది.

''ఏమి ఆజ్ఞ మహారాణీ!'' అన్నాడు వాడు తలవాల్చి వినయంగా.

''వీడ్ని తీసుకుపోయి కందకంలో పడేసి రా ముందు!'' అన్నది.

''ఆజ్ఞ మహారాణీ!'' అంటూ వాడు ద్వారపాలకుడి శవాన్ని కందకంలో పడేసి వచ్చి ఆమె ముందు తలవాల్చి నిల్చున్నాడు.

''ఇటు చూడు!'' అన్నది వైజయంతి.

ఆమె వైపు చూసిన ద్వారపాలకుడు నిశ్చేష్టుడైపోయాడు.

వైజయంతి నగ్నంగా తల్పం మీద పడుకుని వుంది. విలాసంగా నవ్వుతూ వాడివంక చూస్తోంది.

''ఇంకా అలా చూస్తూ నిల్చున్నావేం? రా... నా కోరిక తీర్చు!'' అన్నది వైజయంతి ఆజ్ఞాపిస్తూ.

''మహారాణీ!...?'' వాడు ఆశ్చర్యపోతూనే చకచక ఆలోచిస్తున్నాడు- మొదటి ద్వారపాలకుడు ఆత్మహత్య చేసుకున్నాడా లేక రాణి వాడ్ని పొడిచి చంపేసిందా? - అని.

''మరేం మాట్లాడక తలుపు బంధించి రా!'' అన్నదామె.

''మహారాణీ, చెలికత్తెలు, దాసదాసీ జనం ...!?'' వాడు సందేహిస్తున్నాడు. ఆమె సౌందర్యాన్ని రెప్పవాల్చకుండా తాగేస్తున్నాడు.

''తెల్లవారే వరకు ఎవరూ ఈ శయన మందిరం దరిదాపులకి రాకుండా ఆజ్ఞాపించాను. నీకేం భయం లేదు'' అన్నది.

వాడికి చాలా ఉత్సాహంగా ఉంది. మహారాణితో తనవంటి వాడికి పొందు దొరకటం కలా! నిజమా? తలుపులు బంధించి రెట్టించిన వేగంతో తల్పం మీద ఎగిరి గంతేశాడు. సుడిగాలిలా వైజయంతిని చుట్టేశాడు. ఆమెను ఊపిరాడకుండా సున్నితమైన శరీరాన్ని పొట్టేలు కుమ్మినట్టు కుమ్మేశాడు.

అయినా ఆమెను వాడి చేష్టలు బాధ కలిగించలేదు. అనిర్వచనీయమైన బాధ శరీరాన్ని పులకింపచేస్తుండగా, తానొక రాణినన్న సంగతి, తన శరీరాన్ని పంచుకుంటున్న మగాడు భృత్యుడన్న సంగతి, గడ్డిపోచ విలువ చెయ్యని వాడన్న సంగతి అన్నీ మరచిపోయింది.

ఆమెకా క్షణంలో గుర్తున్నది ఒకటే- అతను